RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -123 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం16 ఫిబ్రవరి 2025



2లో

# నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు

**నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం... రేవంత్ రెడ్డి వివరణ**

**మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడి**

**బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలన్న ముఖ్యమంత్రి**

## తలసేమియా బాధితులకోసం

# ఎన్టీఆర్ ట్రస్ట్ మ్యూజికల్ నైట్



**బెజవాడలో మ్యూజికల్ నైట్...**

**ఒకే టేబుల్ వద్ద చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ**

**తలసేమియా బాధితులకోసం నిధుల సేకరణ**

**తమన్ సంగీత సారధ్యంలో కార్యక్రమం**

**హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు**

విజయవాడ ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15:
తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునేందుకు నిధుల సేకరణ కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసింది. టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యంలో ఈ మ్యూజికల్ నైట్ జరిగింది. బెజవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు,మిగతాది 2లో...

# ఆశావర్కర్లను తొలగించబోం

**ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు**

**మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు**



విశాఖపట్నం,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15:
ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించిమిగతాది 2లో...



# ఇదిగో సిరా చుక్క!

**: ప్రజాస్వామ్యంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు**

**ప్రజాస్వామ్య భారత్‌లో అద్భుతంగా జీవిస్తున్నామన్న జైశంకర్**

**ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్న వ్యాఖ్యలతో ఏకీభవించనన్న కేంద్రమంత్రి**

**కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని అంగీకరిస్తానన్న కేంద్రమంత్రి**

భారత్ ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ తాము అద్భుతంగా జీవిస్తున్నామని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామని చెప్పారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు హక్కును వినియోగించుకున్నానంటూ తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు.మిగతాది 2లో...

## ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను

# నిండా ముంచారు

**రైతుల ఆత్మహత్యల్లో ఏపీది మూడోస్థానం అని షర్మిల వ్యాఖ్యలు**

**రైతులు గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారని వెల్లడి**

**చంద్రబాబు, జగన్ ధరల స్థిరీకరణ నిధి పేరిట మోసం చేశారని విమర్శలు**

ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15:
"లక్షల్లో అప్పులు... రోజుకో ఆత్మహత్య... రైతుల బలవన్మరణాల్లో మూడో స్థానం... ఇదీ మన రాష్ట్రంలో రైతుల దీనస్థితి" అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడంలేదని విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్నపూర్ణగా పేరొందిందని... పంట దిగుబడుల్లో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన రైతులు ప్రస్తుతం గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారని షర్మిల విచారం వ్యక్తం చేశారుమిగతాది 2లో...



## ఆందోళన కలిగిస్తున్న

# సైబర్ నేరాలు

**సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం**

**సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి - హోంమంత్రి అనిత**



2లో

# ఎన్టీఆర్ ట్రస్ట్ కు పవన్ కల్యాణ్ రూ.50 లక్షల భారీ విరాళం

**విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్**

**ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**హాజరైన పవన్ కల్యాణ్**

**టికెట్ కొనకుండా వచ్చినందుకు గిల్టీగా ఉందని వెల్లడి**

**వేదికపైనే భారీ విరాళం ప్రకటించిన వైనం**





విజయవాడ ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15:
విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు."ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నాఇ సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చనిమిగతాది 2లో...

## సేంద్రియ వ్యవసాయానికి

# ప్రోత్సాహం...



**నెల్లూరు పర్యటనలో సీఎం చంద్రబాబు**



**అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు**

**రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు**

**చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు**

నెల్లూరు,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15:
అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా మిగతాది 2లో...

# ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

. "గత పదేళ్లుగా రైతులకు ప్రభుత్వాలు మాయమాటలు చెబుతూనే ఉన్నాయి. చంద్రబాబు మొదటి ఐదేళ్లు ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని మాట తప్పారు. ఆ తర్వాత జగన్ ఏడాదికి రూ.3 వేల కోట్లతో నిధి అని మోసం చేశారు. ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు. ధరల స్థిరీకరణ పేరుతో రాజకీయాలు చేశారే తప్ప... రైతుకు రూపాయి ఇచ్చింది లేదు. రాష్ట్రంలో వరి ధాన్యానికి బస్తాకు రూ.1,400 మించి ధర పలకడం లేదు... పత్తి ధర రూ.12 వేల నుంచి రూ.6 వేలకు పడిపోయింది. మిర్చి రూ.23 వేలు అందాల్సిన చోట రూ.11 వేల కంటే ఎక్కువ ధర అందడంలేదు. కంది రూ.10 వేల నుంచి రూ.7 వేలకు పడిపోయింది. రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని తక్షణమే ఏర్పాటు చేయండి... గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి. అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తామని చెప్పిన రూ.20 వేల సాయాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

## నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

# ఇదిగో సిరా చుక్క!

(మొదటి పేజీ తరువాయి)

జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా? అని అడిగిన ప్రశ్నపై ఆయన మాట్లాడారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని ఆయన అన్నారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవని చెప్పారు.ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఒక సెనేటర్ వ్యాఖ్యానించారు. దీనికి జైశంకర్ బదులిస్తూ, ప్రజాస్వామ్య భారత్ దాదాపు 800 మిలియన్ల మందికి పోషకాహార సహాయాన్ని అందిస్తోందని వెల్లడించారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయనే విషయాన్ని మాత్రం అంగీకరిస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో దీనిని ఒకేవిధంగా పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని ఆయన అన్నారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను ఆయన ఖండించారు.

# ఆశావర్కర్లను తొలగించబోం

(మొదటి పేజీ తరువాయి)

ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయుడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే.. అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ కు పవన్ కల్యాణ్ రూ.50 లక్షల భారీ విరాళం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు. బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## తలసేమియా బాధితులకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ మ్యూజికల్ నైట్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్, బాలయ్య ఒకే టేబుల్ వద్ద కూర్చుని తమన్ సంగీత విభావరిని ఆస్వాదించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఇటీవల మాట్లాడుతూ, సాధారణంగా చంద్రబాబు ఖర్చులకు తానే డబ్బులు ఇస్తుంటానని, కానీ ఈ కార్యక్రమం కోసం చంద్రబాబు తన సొంత ఖాతాలోంచి డబ్బు తీసి టికెట్ కొన్నారని వెల్లడించారు. చంద్రబాబు ఒక టేబుల్ బుక్ చేసుకున్నారని తెలిపారు. కాగా, కూటమి ప్రభుత్వ పెద్దలు ఒకే టేబుల్ వద్ద కూర్చున్న దృశ్యాలతో కూడిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం...

(మొదటి పేజీ తరువాయి)

వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే ప్రక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇరిగేషన్ పెడితే అందరూ ఎగతాళి



చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం.. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది.. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు..

# మరోమారు వార్తల్లోకి శీష్‌మహల్

**పునరుద్ధరనలో నిధుల దుర్వినియోగం**

**ఆప్ అవినీతిప విచారణకు ఆదేశాలు**

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజ్రీవాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలాసవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికారిక నివాసానికి



పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్‌మహల్ ను విస్తరించారని ఢిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచిస్తున్నట్లు సమాచారం.ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వరకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృథా చేశారని బీజేపీ ఆరోపించింది. మొత్తానికి ఆప్ అధికారాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవకతవకలపై కేంద్రం దృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు ముఖ్యమంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

**సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం**

**సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి**

**హోంమంత్రి అనిత**

విజయవాడ,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చన్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని..



పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷-టం÷-మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఇదిలావుంటే వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించార న్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాడరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం16 ఫిబ్రవరి 2025

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో బాల అకాడమీ పాఠశాల చిన్నారులు





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల ఎన్టీఆర్ షాదిఖాన యందు శనివారం నాడు ముఖ్యమంత్రి వారి ఉత్తర్వుల మేరకు స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమము ప్రతినెలలో మూడవ శనివారం లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.ఎం.డి. ఫరూక్ న్యాయ మరియు మైనారిటీ శాఖ మంత్రి, భీమనపల్లె. పురంధర్ ఆరో వార్డు కౌన్సిలర్, పిచ్చికే నాగార్జున ఒకటవ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగినది పాఠశాల చిన్నారులను గౌరవ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అభినందించడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన జిల్లాను రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచయ కార్యక్రమంలో మనమందరము మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా వేయాలని పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉండేలా మనమంతా కృషి చేయాలని తెలియజేశారు.

# ఆలమూరు విద్యార్థినులను వేధిస్తున్న ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేయాలి

**-బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె సతీష్ కుమార్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఆలమూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చాలా బాధాకరం మరియు సిగ్గుకరమని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆలమూరు విద్యార్థినుల విషయంలో పాణ్యం ఎంఈఓ కోటయ్య , నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి మరియు పాణ్యం పోలీస్ వారు వాస్తవాల ఆధారంగా ఉపాధ్యాయుడు తప్పు చేసినట్లు రుజువైతే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.గతంలో పాన్యం మండలం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మద్దూరులో కూడా ఇలాంటి ఘటనలే జరిగితే తూతూ మంత్రంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని, పోలీస్ కేసు నమోదు చేయించకపోవడం వల్లే మరల ఇలాంటి ఘటనలు పునరావృతం అవుచున్నాయని అన్నారు. తక్షణమే విద్యార్థులను మరియు తల్లిదండ్రులను విచారించి తప్పుడు పనులు చేసిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులందరికీ బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

# పొగాకు పరిశోధనలను పరిశీలించిన శాస్త్రవేత్తలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాలలోని అఖిలభారత పొగాకు సమన్వయ పథకము పరిశోధనలను ఐ సి ఏ ఆర్ కేంద్రీయ పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రి డైరెక్టర్ డాక్టర్ ఎం శేష మాధవ్ పొగాకు పరిశోధనలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ డాక్టర్ ఎం జాన్సన్ పొగాకు శాస్త్రవేత్తలు డాక్టర్ పుల్లి బాయి డాక్టర్ సతీష్ బాబు గారు పాల్గొని డైరెక్టర్ గారికి ఇక్కడ శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న పరిశోధనల గురించి వివరించడం జరిగింది. శేషమాధవ్ పరిశోధనలను చూసి నందాల పోగాకు 1 మరియు నంద్యాల పొగాకు రెండు అనే బీడీ పొగాకు రకాలు నంద్యాల పరిశోధన స్థానం నుండి విడుదలై ఉన్నాయి. కాబట్టి వీటిలో నంద్యాల పొగాకు రెండు అనే రకము చాలా బాగుంది దాని దిగుబడి కూడా మామూలు రకాలతో పోల్చి చూస్తే అధిక దిగుబడి నమోదు చేశాయి. కాబట్టి దాన్ని నాణ్యత అధిక దిగుబడి కలిగి ఉండడం వల్ల నంద్యాల రెండు రకాన్ని రైతుల పొలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు తరబడి డైరెక్టర్ మాట్లాడుతూ ఈ రెండు జిల్లాలు నంద్యాల కర్నూలు జిల్లాల్లో పొగాకు సాగి విస్తీర్ణం గణనీయంగా పెరిగినందున ఇక్కడ పొగాకు పంట పై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు తక్కువ కాల పరిమితి కలిగి అధిక దిగుబడి నిచ్చే పొగాకు రకాల పైన పరిశోధ నలు నిర్వహించాలని కోరారు.

# తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నగర్ లో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్. ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇటీవల రోడ్డు పనిని భూమి పూజ చేశారు.భూమి పూజ చేసిన 15 రోజుల్లోనే వేగంగా రోడ్డు పనిని ప్రారంభించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. 38వ వార్డు ఇంచార్జి టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు వైయస్సార్ నగర్ లో నిర్మాణం జరుగుతున్న రోడ్డు పనులని స్వీయంగా పర్యవేక్షణ చేస్తూ, ఇసుక,కంకర,సిమెంట్ వంటివి నాసిరకంగా కాకుండా తగిన మోతాదులో వాడాలని కాంట్రాక్టర్ కి సూచించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అద్వర్యంలో వైయస్సార్ నగర్ వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి 8 ఫరూక్ మరియు ఫయాజ్ ఫిరోజ్ గార్లకు తోపాటు 38వ వార్డు వైయస్సార్ నగర్ టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గరాముడులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప,సచివాలయ సిబ్బంది,జాఫర్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్టస్థాయి పరీక్షలో సత్తా చాటిన శాంతినికేతన్ విద్యార్థులు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:** నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు జె.సి.బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుతూ ఉత్తమ ర్యాంకులను సాధించడం గర్వకారణం.7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించగా, 6వ తరగతి విద్యార్థి కార్తిక్ 3వ ర్యాంక్ సాధించారు. ఈ విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను గమనించి, పాఠశాల చైర్మన్ సుధాకర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విజయానికి గుర్తుగా మెమెంటోలు మరియు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ, "విద్యార్థులు తమ కృషి, పట్టుదల, మరియు సైన్స్ , మెడికల్ రంగంపై ఆసక్తితో ఈ గొప్ప విజయాన్ని సాధించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మరియు విద్యార్థుల అంకితభావం కలిసి ఈ విజయానికి దారితీశాయి. భవిష్యత్తులో మరిన్ని విజయం సాధించాలని మా ఆశీర్వాదాలు" అని అన్నారు.ఈ విజయంతో శ్రీ శాంతినికేతన్ స్కూల్ ప్రతిష్ట మరింత పెరిగింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సంతోష్, కార్తిక్ లకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వీరు భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి మెడికల్ రంగంలో గొప్ప స్థాయికి చేరాలని కోరుకుంటున్నాం.

# రైతులకు విశిష్ట సంఖ్య పై అవగాహన కార్యక్రమం





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 15:
నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పాండురంగపురం, చాపిరేవుల మరియు పుసులూరు రైతు సేవ కేంద్రాల యందు సమావేశాలకు వ్యవసాయ అధికారి నంద్యాల వారు హాజరై మాట్లాడుతూ రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి అనగా భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అనీ ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని తెలియచేసారు. ప్రభుత్వ పథకాలు, అనగా

1.పీఎం కిసాన్ చెల్లింపులు
2.పంటల భీమా
3.పంట రుణాలపై వడ్డీ రాయితీ
4.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,
5.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,
6.సూక్ష్మసేద్యం పై రాయితీ,
7.పంట రుణాలు
8.పెట్టుబడి సాయం.

తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది అని తెలియచేసారు.
ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడానికి మీ గ్రామాల యందలిరైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి క్రింద తెలుపబడిన డాక్యుమెంట్స్ సమర్పించి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అని తెలియచేసారు.

**కావాల్సిన డాక్యుమెంట్స్:-**

1.ఆధార్ నెంబర్
2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్
3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) అదేవిధంగా రైతిలందరూ %వ%- పంట మరియు %వ నెఎ% ప్రతీ రైతు రైతు చేయించకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కానాల గ్రామస్తుల పక్షాన నిలబడతాం న్యాయం కోసం పోరాడుతాం..!

## -మాజీ ఎమ్మెల్యే శిల్పారవి

**-వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను లాక్కోవడం దుర్మార్గం.**
**-మూడు సెంట్లు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాన్ని టిడిపి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.**
**-జిల్లా స్థాయి అధికారులు పేదల వైపు న్యాయం వైపు నిలబడాలి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
ఇటీవల నంద్యాల మండలం కానాల గ్రామంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించి టిడిపి నాయకులు ఇళ్ల స్థలాలను, పట్టాలను లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పేద ప్రజల ఇళ్లస్థలాలను, పట్టాలను లాక్కోవడం దుర్మార్గమైన చర్యని అన్యాయంగా పేదలపై టిడిపి నాయకులు దౌర్జన్యం చలాయిస్తున్నారని, పోలీసు అధికారులు వీరికి న్యాయం చేయాలని కోరుతూ శనివారం ఎస్డిపిఓ ఏఎస్పి మంద జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కానాల గ్రామస్తులకు జరిగిన అన్యాయాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి తెలియజేశారు.అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే గత ప్రభుత్వంలో అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పటాలను, స్థలాలను టిడిపి నాయకులు దౌర్జన్యంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. అలాగే నంద్యాల పట్టణం ఎస్సార్బీసీ కాలనీ సమీపంలోని కుందూ నది ప్రాంతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో టిడిపి నాయకులు మట్టిని అక్రమంగా తవ్వుకుంటూ నివాస యోగ్యంగా లేనివిధంగా ఆ ప్రాంతాన్ని చేస్తున్నారని అన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సంబంధిత ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ ఉన్నారని అటువంటి వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానాల గ్రామంలో జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన పట్టాలను లాక్కోవడం, తిరిగి కొత్త పట్టాలను ఇస్తామని చెబుతూ కొత్త పట్టాలను ఇవ్వడానికి ఇళ్ల స్థలానికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ఎంతో అభ్యంతరకరమైన విషయమని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఇటువంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని స్పష్టం చేశారు. కానాల గ్రామస్తుల పక్షాన తాము నిలబడతామని న్యాయం వైపు పోరాడుతామని అన్నారు. పోలీసు అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రోటోకాల్ పాటించని గురు రాజా విద్యాసంస్థల అధినేతలు.

**-స్థానిక మంత్రిని విస్మరించిన గురురాజా యాజమాన్యం.**
**-జరిగిన సంఘటనపై భగ్గుమంటున్న టిడిపి శ్రేణులు, ప్రజాసంఘాలు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:**
నంద్యాల పట్టణంలో జరుగుతున్న గురురాజా విద్యాసంస్థల 23 వ వార్షికోత్సవంలో ప్రోటోకాల్ విస్మరించిన విద్యాసంస్థల అధినేతలు.లోకల్ గా ఉన్న మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ వారిని నంద్యాల ఎంపీ ని విస్మరించిన గురురాజా విద్యాసంస్థల అధినేతలుఎక్కడో ఉన్న అనంతపురం జిల్లా మంత్రికి ముఖ్యస్థానం కలిపించిన విద్యా సంస్థల అధినేతలుకూటమి ప్రభుత్వ నేతల మధ్య అగాధం పెంచడానికి ఈ ప్రయత్నమా.? అంటున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు జిల్లా మంత్రి అయినటువంటి ఎన్ఎండి ఫరూక్ ను విస్మరించడంపై గుర్రుగా ఉన్న స్థానిక టిడిపి నాయకులు మరియు కార్యకర్తలుస్థానిక జిల్లా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పాల్గొనక పోవడంతో ఈ వార్షికోత్సవ వేడుకలను బాయ్కాట్ చేసిన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు.కేవలం ఎన్ఎండి ఫరూక్ వస్తున్నట్లుగా ఫోటోలను బ్యానర్లకే పరిమితమవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా మంత్రికి గురురాజా విద్యాసంస్థల నుండి ఆహ్వానం ఉందాలేదాఅన్నది కూడా నంద్యాలలో చర్చనీయాంశంగా మారింది. జరిగిన సంఘటనకు గుర్బాజ విద్యా సంస్థల యాజమాన్యం బాధ్యత వహించాలని అంటున్న టిడిపి శ్రేణులు.

# వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలపై నాయకులపై దాడులు చేస్తే ఊరుకోం..!

**-మాజీ ఎమ్మెల్యే లు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి రెడ్డి.**

**-టిడిపి నాయకుల అరాచకాలు దౌర్జన్యాలు చూస్తూ ఊరుకోం.**

**-పోలీసు అధికారులు న్యాయం చేయకపోతే నిరసనకు దిగుతాం.**





ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఫిబ్రవరి 15:
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకుల పై దాడులు చేస్తూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్డిపిఓ ఎస్పి మంద జావలి ఆల్ ఫోన్స్ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీశైలం మరియు నంద్యాల నియోజకవర్గాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితిని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకులపై టిడిపి నాయకులు దాడులు చేస్తూ పోతుంటే తాము చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమని టిడిపి అరాచకాలను అడ్డుకుంటామని ఎంత దాకా అయినా సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త, రైతు పుల్లయ్య తనను టిడిపి నాయకులు రామలింగారెడ్డి ఎమ్మెల్యే ప్రోద్భలంతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందులు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతూ సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో పుల్లయ్య ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి బాధితున్ని హాస్పిటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...

శ్రీశైలం నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలను దౌర్జన్యాల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిస్థితిని వివరించడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లోని రైతు వైఎస్ఆర్సిపి కార్యకర్త పుల్లయ్యను ఎమ్మెల్యే ప్రోద్భలంతో టిడిపి నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని దానిని తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ విషయంపై బండి ఆత్మకూరు ఎస్సై బాధితుడు పుల్లయ్య యూరియా కొరతతో ఆత్మహత్య ప్రయత్నం చేశాడని అసత్యపు స్టేట్మెంట్తో కేసును నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని ఏఎస్పి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోరడం జరిగిందన్నారు. అలాగే మసీదుపురం గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఇంటి పైకి టిడిపి నాయకులు వెళ్లి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని, అయితే ఈ ఘటనలో దాడి చేసిన వారే బాధితులపై కేసులను నమోదు చేయించడం దుర్మార్గమని అన్నారు. దీనిపై ఎస్డిపిఓ ఏఎస్పి మంద జావలి విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరడం జరిగింది అన్నారు. టిడిపి పాలనలో రోజురోజుకు దుర్మార్గాలు దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నా యన్నారు. అలాగే నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో కూడా టిడిపి నాయకుల దౌర్జన్యకాండ పెరిగిపోతుందని పోలీసు అధికారికి వివరించారు. పోలీస్ అధికారులు న్యాయం పక్షాన నిలవాలని న్యాయం చేయకపోతే తమ నిరసన గలాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. కొన్ని మండలాలలో పోలీస్ స్టేషన్లో ఎస్సైలు టిడిపి కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారిపై కూడా పోలీసు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, న్యాయం వైపు నిలవాలని విజ్ఞప్తి చేశారు.నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో సమస్యలను ఏఎస్పి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఐపీఎస్ అధికారిగా ఉన్న మంద జావలి ఆల్ఫోన్స్ నేరుగా నంద్యాలకు పోస్టింగ్ కావడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. విధుల పట్ల నిబద్ధతతో అలసత్వం లేకుండా న్యాయం వైపు ఆమె ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల మండలం రాయమాల్ పురం గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనపై ఏఎస్పీకి వివరించడం జరిగిందని, పేదల ఇళ్ల పై టిడిపి నాయకులు దాడులు చేశారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాకూడదని, చట్టాన్ని ఎక్కడైనా అలసత్వం లేకుండా సంబంధిత అధికారులు అమలు చేయాలని, తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి కార్యకర్తలను అనుబంధంగా ఉన్న నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులపై కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్యాయాన్ని అణచివేసేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు న్యాయం వైపు నిలబడకపోతే నిరసన గలాన్ని తమ గొంతుకను వినిపించాల్సి వస్తుందని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ,అడ్వకేట్ కృష్ణారెడ్డి, గని కరీం, సోమశేఖర్ రెడ్డి పార్థుడు,జిక్రియా, రాయమల్పురం భాష, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ షాదీ ఖానా నందు "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమానికి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంను నిర్వహిస్తుందని. చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు."స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు . గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు కూడా పన్నులు వసూలు చేసిందని, చెత్త పన్ను కట్టని వారిని ఇబ్బందులకు గురి చేసిందనిమండిపడ్డారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సి.ఎం చంద్రబాబు చెత్త పన్ను ను రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వమే అధికారికంగా నెలలో ఒక్క రోజు చెత్తలను తొలగించే కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇక రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందు కు ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మంత్రి ఫరూక్ రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా, కౌన్సిలర్లు నాగార్జున , పురంధర్ కుమార్ మరియు టిడిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు నిత్యావసర కిట్ల పంపిణీ

**-జన్మదినోత్సవాలు సేవా కార్యక్రమాలతో నిర్వహించుకోండి. - డాక్టర్ రవి కృష్ణ.**

**-లయన్స్ సభ్యుడు మేడా చంద్రశేఖర్ మనవడి జన్మదినోత్సవం లో దృష్టి లోప దివ్యాంగులకు సేవా కార్యక్రమం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో స్థానిక సెయింట్ లూక్స్ అంధుల వసతి గృహంలో, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు మేడా చంద్రశేఖర్ మనవడు దువాన్ష్ రామ్ జన్మదినోత్సవం పురస్కరించుకుని,30 మంది దృష్టి లోప దివ్యాంగులకు నిత్యావసర కిట్లు, దోమల నివారణకు మస్కిటో కాయిల్స్ పంపిణీ చేసి, విందు ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దృష్టి లోప దివ్యాంగులు తమ దృష్టిలోపాన్ని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో బ్రెయిలీ లిపి సహకారంతో బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. సెయింట్ లూక్స్ వసతి గృహంలో చదువుకున్న అనేకమంది దృష్టి లోప దివ్యాంగులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడి తిరిగి అంధుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కృత్రిమ మేధ తో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి వారు రూపొందించిన కళ్ళ అద్దాలు అంధులకు గొప్ప వరం కానున్నాయని,వాటిని దాతల సహకారంతో అవసరం ఉన్న పేద అంధ విద్యార్థులకు అందజేస్తామన్నారు. పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను వివిధ దివ్యాంగుల వసతి గృహాలలో, వృద్ధాశ్రమాలలో సేవా కార్యక్రమాల తో నిర్వహించుకోవాలని కోరారు.దువాన్ష్ రామ్ తో కేక్ కట్ చేయించి, దృష్టి లోప దివ్యాంగులతో కలసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, విందు భోజనంతోపాటు కేకును పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సీనియర్ లయన్స్ సభ్యులు యూసుఫ్, మేడా చంద్రశేఖర్, బాలుని తల్లిదండ్రులు సురేష్, హిమజ, హాస్టల్ నిర్వాహకులు చంద్రశేఖర్, చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు గ్రామము హెడ్ మాస్టర్ ను వెంటనే సస్పెండ్ చెయాలి.




ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 15 పాణ్యం మండలం లోని ఆలమూరు గ్రామం లో మండలం పరిషత్ ఆప్పర్ ప్రైమరీ స్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థుల పైన స్థానిక హెడమాస్టర్,మల్లేశ్వర్ ఈ రోజు శ్రావణి అనే అనే విద్యార్థి పైన చేతులు వేయడం,కాళ్లు వేయడం, భుజాలు తడవడం ఇలాంటివి చేయడం తో విద్యార్థి బయపడి తల్లిదండ్రులు కు తోటి విద్యార్థులకు చెప్పాడంతో అక్కడ ఉన్న గ్రామస్తులు అతనికి దేహ శుద్ధి చేసారు. తరువాత అతను వెంటనే తప్పిచుకొని వెంటనే పారిపోయాడు. ఈ విష్యాము పై వెంటనే స్పించిన నంద్యాల జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతు ఆ హెడ్ మాస్టారు మల్లేశ్వర్ ను వెంటనే సస్పెండ్, చేసి అతనిని విధులనుండి తొలగించాలి అలాగే అతని పైన కేసు నమోదు చేయాలని కోరుతూ శ్రావణి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమం లో ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షులు వనము వేంకటాద్రి, మండలం నాయకులు రాజు, వేణు, శ్రీ రామ్, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి కార్యాలయ నిర్మాణానికి రూ.700 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పగలరా..?

**-నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య డిమాండ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు తేవడంలో ఎన్ డి ఏ ప్రభుత్వం (తెలుగుదేశం-బీజేపీ కూటమి) పూర్తిగా విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎటువంటి కృషి చేయడం లేదని. రాష్ట్ర ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ఆయనపై ఉందని నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరిస్తున్నప్పుడు, ఢిల్లీలో రూ.700 కోట్లతో బీజేపీ కార్యాలయం నిర్మించడానికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఢిల్లీలో ఆర్ఎస్ఎస్ కార్యాలయం నిర్మాణానికి రూ.150 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు తన విదేశీ ప్రయాణాల ఖర్చు ఎవరు భరిస్తున్నారు అనేది దేశ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, కుంభమేళకు కేంద్రము రూ.2100 కోట్లు కేటాయించగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.7500 కోట్లు కేటాయించిందనిబీ ప్రజల డబ్బును ఈ రకంగా ఖర్చు పెడుతుంటే అభివృద్ధికి ఎక్కడి నుంచి తెచ్చి ఖర్చు పెడతారని విమర్శించారు. జనవరి 29న కుంభమేళలో 30 మంది ప్రాణాలకు కోల్పోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతా రహిత్యమని విమర్శించారు.ప్రజల కష్టానికి, రాష్ట్రాల అభివృద్ధికి డబ్బులు ఇవ్వకుండా, బీజేపీ పార్టీ తమ స్వప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దారుణమన్నారు.అమెరికా సహా పలు దేశాలు వేలాది మంది భారతీయులను దేశం తిరస్కరిస్తున్నా, కేంద్ర ప్రభుత్వం వారిని రక్షించే చర్యలు తీసుకోవడం లేదు. భారతీయ వలసదారులపై అమెరికా ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధ నిర్వాసానికి మోడీ ప్రభుత్వం స్పందించకుండా చేతులెత్తేసింది. విద్య, ఉద్యోగం మంచి భవిష్యత్తు కోసం అమెరికాకు వెళ్లిన భారతీయులను అవమానకరంగా వెనక్కి పంపడమే కాకుండా సంకెళ్లతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి అమృత్ సర్ లో దింపేసి వెళ్ళింది. అది 140 మందికే కాదు మొత్తం 140 కోట్ల భారతీయులకు అవమానమే. దీనిపైన నరేంద్ర మోడీ గాని, విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి గాని పట్టించుకోలేదని మండిపడ్డారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి, మత సామరస్యానికి బీజేపీ-ఆర్ఎస్ఎస్ విధానాలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. దేశాన్ని విభజించే విధంగా, ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్న విషయం స్పష్టంగా అర్థమవుతోంది. అఖండ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల ప్రజల హక్కులను పరిరక్షించి, దేశాభివృద్ధికి పట్టం కడుతుందన్నారు.దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, మత సామరస్యాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి, బీజేపీ కుటిల రాజకీయం నుంచి దేశాన్ని కాపాడాలని కోరుతున్నాం.

# కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 15:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్న సమయంలో నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, ఏఓ రవికుమార్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది.పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ మొదలుకొని అన్ని సెక్షన్ల గదులను పరిశుభ్రం చేయడంతో పాటు కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థాలను వేసి... చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని సూచించారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని కోరారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# న్యూక్లియస్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ ను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15: ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37% సాధించింది. అదేవిధంగా మరో 6 మంది విద్యార్థులు 90 కి పైగా పర్సంటైల్ సాధించారు. లిఖిత్ 96 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 93.31పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారు. మరో 10 మంది విద్యార్థులు 80 పర్సంటైల్ పైగా సాధించారు ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు అనిషా తబసుమ్ ను ప్రశంసిస్తూ శాలువా తో సన్మానించారు. త్వరలో రాయబోయే అడ్వాన్స్ లో మంచి మార్కులు సాధించి ఐఐటి పొందగలవని ఆశీర్వదించారు. అదేవిధంగా ఇంతటి అద్భుత ఫలితాలకు కారణమైన న్యూక్లియస్ కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి , డైరెక్టర్ వాసుదేవరెడ్డి , ముఖ్య సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి ,అధ్యాపక బృందాన్ని, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణానది యాజమాన్య బోర్డు ను కర్నూల్ లో ఏర్పాటు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:** కృష్ణా నదీ జలాల పంపిణీలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టులో సక్రమ నీటి నిర్వహణ జరగాలంటే కృష్ణా నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలనీ, ఆ దిశగా ముఖ్యమంత్రి తో చర్చించి కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేసేలా కృషి చేయాలని న్యాయ, మైనారిటీ వెల్ఫేర్ శాఖా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూఖ్ కి విజ్ఞప్తి చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి. ఈ సందర్భంగా కృష్ణా నది యాజమాన్య బోర్డు ఆవశ్యకత గురించి మంత్రి కి దశరథరామిరెడ్డి వివరించారు.మంత్రి ని కలిసిన బృందంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి ఉన్నారు.

# సేవాలాల్ మార్గం ఆచరణీయం

## జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



అమరావతి,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: సంత్ సేవాలాల్ ఏపిలో పుట్టినా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని, పేదలు, ప్రత్యేకంగా గిరిజనులు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కేంద్రం నిధులతోనే అమరావతి అభివృద్ధి.!

-బిజెపి కార్యకర్తలు పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళండి.

-బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్








ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
కేంద్ర ప్రభుత్వ నిధులతో అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణంలో ఒక ప్రవేటు కార్యక్రమానికి మంత్రి హాజరవుతున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు వినతి మేరకు పార్టీ కార్యాలయం కు చేరుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం నంద్యాల బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.నంద్యాల జిల్లాల్లో బిజెపి కార్యకర్తల సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందించిన నిధులతో అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.దేశంలో 19 రాష్ట్రాల్లో బిజెపి హవా సాగుతుందని పేర్కొన్నారు.బిజెపి బడ్జెట్ లో అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించారని అన్నారు.ఇన్ కం ట్యాక్స్ తగ్గించడం వల్ల ఎందరికో ఉపయోగం అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం భారీగా నిధులు ఇవ్వడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.పేద ప్రజల కోసం బిజెపి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయడానికి ప్రతి కార్య కర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్ర శేఖర్,రమేష్ బాబు,లక్ష్మి రెడ్డి,ఉపేంద్ర నాథ్ రెడ్డి,స్వామి రెడ్డి, గాండ్ల ఈశ్వర్,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 15:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నంద్యాల జిల్లాను స్వచ్ఛత జిల్లాగా రూపొందించేందుకు తమ వంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం ఉదయం మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాలలో, మధ్యాహ్నం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాణ్యం మండలం భూపనపాడు గ్రామంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, పబ్లిక్ స్థలాలలో ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు. కలెక్టర్ తో పాటు అన్ని స్థాయిల అధికారులు, ప్రజలు స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫిబ్రవరి మాసంలో "వనరు-మూల వనరు" అంశంతో స్వచ్ఛ కార్యక్రమాలను పాటిస్తున్నామన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోవాలి

## -మైనారిటీ సంక్షేమ మంత్రి కి డి ఎం డబ్ల్యూ ఓ కి వినతి పత్రాలు ఇచ్చిన ఆల్ మేవా, నంద్యాల ముస్లిం జేఏసీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
ఆల్ మేవా మరియు నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, ఎస్. ఎమ్ డి. అబులైస్, మౌలానా అబ్దుల్లా రషాది లు సంయుక్తంగా గౌరవ న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్. ఎండి. ఫరూఖ్ ని మరియు సబిహా పర్వీన్, డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ వారిని నంద్యాలలో మంత్రి కార్యాలయంలో కలిసి, ముస్లిం మైనార్టీల పిల్లలు బీదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే పాఠశాలల నుండి డ్రాప్ ఔట్ అవుతున్నారని దీనివల్ల మైనారిటీలు విద్యకు దూరమై అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్నారని, కాబట్టి మైనారిటీ బాల బాలికలకు ఏపీ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలు విడివిడిగా ప్రారంభించాలని కోరారు. డిగ్రీ విద్యను సాధించిన మైనారిటీ గ్రాడ్యుయేట్లు కోచింగ్ తీసుకునే ఆర్థిక స్తోమత లేక అగ్రవర్ణాల వారితో సమానంగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో పోటీ పడలేక ఆర్థిక వెనుకబాటుతనానికి గురవుతున్నారని, కావున వారి నైపుణ్యాలను అభివృద్ధిపరిచేలా ప్రభుత్వం "సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ను ప్రారంభించాలని కోరారు.ఉర్దూ భాషను కాపాడడానికి 2019లో ప్రారంభించబడిన ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజ్ ను నంద్యాలలోనే త్వరితగతిన నిర్మించాలని వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. మంత్రి డిఎండబ్ల్యూఓ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయమై తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏకే ఖాన్, అబ్దుల్ నబీ, మునిర్ అహమద్, అబ్దుల్ రసూల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోట కందుకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.







ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 15:
ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ ఖాన్, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్త హానికర చెత్తలను వేరువేరు కుండీలలో వెయ్యాలన్నారు. గృహిణిలు ముఖ్యంగా తడి చెత్తను వర్మి కంపోస్టు గా తయారుచేసి ఇంటిలోని మొక్కలు చెట్లకు కంపోస్టుగా వేసుకోవడం ద్వారా ఫల సాయం అందుతుందని అయన సూచించారు.ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అధికారులంతా పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీధులు, డ్రైయిన్లు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ వన్లో భాగంగా "సోర్స్.. రిసోర్స్' థీమ్ను నిర్వహించాలని తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తల సేకరణ, తడి చెత్తతో కంపోస్టు తయారీ, అలాగే వ్యర్థాల వేరు చేయడం ద్వారా సంపద సృష్టి కార్యక్రమాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి చైతన్యం రావాలని ప్రజలు తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ ఖాన్, గ్రామ నాయకులు ఆర్ల సుబ్బయ్య, సర్పంచ్ నల్లజన లక్ష్మీదేవి, గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురురాజాలో వైభవంగా 23వ వార్షికోత్సవ వేడుకలు..!

-వేడుకలను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

-ఘనంగా సాగిన గురురాజా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో 23వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను విశిష్ట అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ వార్షికోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్య అతిథులుగా శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఈ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి గారు విచ్చేశారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి 23వ వార్షికోత్సవ వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఎస్ఎస్సి 2023 - 24 విద్యా సంవత్సరంలో 590 మార్కులు పైగా 7 మంది, 550కి పైగా 94 మంది, 500లకు పైగా 214 మంది విద్యార్థులు మార్కులు సాధించారని వారిని నగదు పారితోషికంతో పాటు, ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి ఫస్ట్ క్లాస్ సాధించారని, గురురాజా పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో స్థిరపడిన 5 మంది పూర్వ విద్యార్థులను అతిథులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత శిఖరాలను చేర్చేలా బోధన సాగిస్తున్న గురురాజా పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాల్లో శిక్షణ అందిస్తూ వారిలోని నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నతిని దృష్టిలో పెట్టుకుని మారుతున్న అంశాలను పరిగణలోనికి తీసుకుని బోధన సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా శ్రీ గురు రాజ పాఠశాల నిలుస్తుందని తెలిపారు. ఇందుకు నిదర్శనం రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడమేనని అన్నారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో తన చిన్న కుమారుడు షేక్షావలి రెడ్డి పర్యవేక్షణలో గురురాజ పాఠశాలను నిర్వహిస్తున్నారు అని చెప్పారు. తండ్రి చూపిన బాటలో నడుస్తూ విద్యార్థులను శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ను స్థాపించిన చైర్మన్ దస్తగిరి రెడ్డి జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారంటే ఆయన కృషి, శ్రమ, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి గారు మాట్లాడుతూ.. మా గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2002 సంవత్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు 23వ వార్షికోత్సవ జరుపుకుంటున్నామంటే ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల పూర్వ విద్యార్థుల సహకారంతో నేడు వేలాదిమంది మంది విద్యార్థులకు విద్యా వనముగా విరాజిల్లుతున్నదని, ప్రతి విద్యార్థి అపురూపమే అనే భావనతో మారుతున్న మారే కాలానికి అనుగుణంగా ఆధునిక టెక్నాలజితో కూడిన విద్యా విధానాలతో ఒలంపియాడ్ ఐఐటి వంటి అంశాల యందు విజ్ఞులుగా ఎస్ఎస్సి నందు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడమే మా నూతన విద్యా విధానాలకు తార్కాణమని చెప్పారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలనే ఉదుద్దేశంతో ఈ వార్షికోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామనీ చెప్పారు. విద్యార్థులు అన్ని రంగాలలో విజయాలను సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. తమ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ద్వారా నంద్యాల కీర్తిని దేశమంతటా విస్తరింప చేస్తునే మా కుమారులు గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వారా నంద్యాల కీర్తిని రాష్ట్రమంతటా వ్యాపింప చేస్తున్నారనీ కొనియాడారు. విద్యార్థులు సాధిస్తున్న సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని, విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కళలు ఆధునిక టెక్నాలజీ వంటి ప్రతి అంశంలో భాగస్వాములు చేసినప్పుడే వారు ఒత్తిడికి గురికాకుండా వారు అనుకున్న స్థాయికి చేరుకోగలుగుతారని చెప్పారు. అనడానికి గురురాజా పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలే ఈ పాఠశాల అభ్యున్నతికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, డాక్టర్ జి రామకృష్ణలు మాట్లాడుతూ నంద్యాలలోనీ గురరాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల రాష్ట్రస్థాయిలోనే పేరు ప్రఖ్యాతులు పొందిందని చెప్పారు. ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తూ అగ్రగామిగా నిలుస్తుందని గుర్తు చేశారు. తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి బాటలో నడుస్తూనే మంచి విద్యావేత్తగా ఎదిగి ఉత్తమ డైరెక్టర్ గా జాతీయ స్థాయి అవార్డును అందుకున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని గుర్తు చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు కాకుండా అనేక క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఇలాంటి విద్యా సంస్థల నంద్యాలలో ఉండడం తమకెంతో గర్వకారణంగా ఉందని చెప్పారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, మోనో యాక్షన్, ఆటలు పాటలతో ఉల్లాసభతంగా వేడుకలు ముగిశాయి. విద్యా సంస్థ డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి గారు, షేక్షావలి రెడ్డి గారు అతిథులకు పూలమాలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

**మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు  పెట్టుబుడుల రాక అన్నదాతల ఆందోళన**



గుంటూరు,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్ఠంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లోని వంశీ నివాసాల్లో సోదాలు

అమరావతిఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్‌కు రెండు దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 94 మంది నిందితులుగా ఉండగా ఇప్పటి వరకు ఏపీ సీఐడీ 40 మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ71గా వంశీ ఉన్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక టీం గాలిస్తోంది. అయితే వంశీని అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల కళ్లు గప్పి 40 నిమిషాల పాటు వంశీ హైడ్రామా ఆడారు. అదే సమయంలో వంశీ ఫోన్ కనపడకుండా పోయింది. నిన్న కూడా ఏపీ సీఐడీ పోలీసులు వంశీకి ఇంటికి వచ్చారు. ఏపీ సీఐడీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా వంశీ నివాసంలో సోదాలు చేశారు. వంశీ భార్య అందుబాటులో ఉండటంతో ఇంట్లో కొన్ని డాక్యుమెంట్లను పోలీసులు సేకరించారు. అలాగే వంశీ నివాసం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించారు. కాగా.. గన్నవరం టీడీపీ కార్యాలయం విధ్వంసం కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీమోహన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన దృశ్యాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# రుషికొండ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు

**అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల**



అమరావతి,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: :రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే.. ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో దీని గురించి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు.ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రుషికొండపై జగన్ సర్కార్ చేపట్టిన నిర్మాణాలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలు చేపట్టడంతో మరోసారి ఇది హాట్ టాపిక్ అయ్యింది. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఖజాజీలబ్గీ÷జీ ఐ౹బఠజీల) సీరియస్ అయ్యారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు ఎందుకు బిల్లులు చెల్లించారని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై పయ్యావుల మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశాలు జారీ చేశారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు.ఇకపై ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లులు చెల్లించవద్దని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు లేదా తన దృష్టికి తీసుకు రాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు అభినందనలు**

హైదరాబాద్,ఆంధ్ర ప్రగతిఫిబ్రవరి 15: :సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం16 ఫిబ్రవరి 2025



# బుమ్రాను కావాలనే ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించని బీసీసీఐ!

రాబోయే టెస్ట్ సిరీస్‌ల్లో రాణించాలనే దూరం పెట్టారా?

మరో నాలుగు రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీ కోసం ఈ రోజు అంటే ఫిబ్రవరి 15న భారత ఆటగాళ్లు దుబాయ్‌కి వెళ్లనున్నారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఎలాగైన ఛాంపియన్స్ ట్రోఫీ గెలవాలనే పట్టుదలతో ఆటగాళ్లంతా ఉన్నారు. అలాగే ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కూడా టీమిండియా ఎలాగైనా కప్పు కొట్టాలని బలంగా కోరుకుంటున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి స్టార్ ప్లేయర్లకు ఇదే చివరి ఛాంపియన్స్ ట్రోఫీ కావొచ్చని చాలా మంది ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ క్రమంలో కప్పు కొడితే బాగుటుందని అనుకుంటున్నారు. అయితే జట్టులో స్పీడ్‌స్టర్, మ్యాచ్ విన్నర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం క్రికెట్ అభిమానులతో పాటు జట్టులోని ఆటగాళ్లను కూడా తీవ్రంగా నిరాశపర్చింది. వెన్ను గాయంతో బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం అవుతున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. బుమ్రా స్థానంలో కొత్త కుర్రాడు హర్షిత్ రాణాను ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. అయితే బుమ్రా పూర్తిగా కోలుకున్నప్పటికీ అతన్ని కావాలనే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించినట్లు సమాచారం. దాని వెనుక పెద్ద ప్లాన్ ఉన్నట్లు కూడా తెలుస్తూ ఉంది. ఆ ప్లాన్ ఏంటి? బుమ్రాను ఎందుకు ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం లేదు? అనే ఇప్పుడు తెలుసుకుందాం.. బుమ్రా వెన్ను నొప్పితో బాధ పడుతున్న మాట వాస్తమే, కానీ, ఆ గాయం నుంచి బుమ్రా పూర్తిగా కోలుకున్నట్లు, అతనికి ఏ సమస్య లేదని బెంగళూరులోని ఎన్‌సీఏ(నేషనల్ క్రికెట్ అకాడమీ) మెడికల్ టీమ్ తాజాగా రిపోర్ట్ ఇచ్చింది. అయినా కూడా భారత సెలక్టర్లు, ముఖ్యంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, బుమ్రాను ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి దూరంగా ఉంచాలని డిసైడ్ అయిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో బీసీసీఐది కూడా అదే నిర్ణయమని సమాచారం. మరి బుమ్రా సెట్ అయినా కూడా అతన్ని ఎందుకు ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం లేదంటే.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కావడానికి మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ లోపు బుమ్రా పూర్తి స్థాయిలో, తన సామర్థ్యం మేరకు బౌలింగ్ చేయలేడని బీసీసీఐ భావిస్తోంది. అలాగే టెస్ట్ ఫార్మాట్‌లో ఫేలవ ప్రదర్శన కనబరస్తున్న రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించి, బుమ్రాను ఆ బాధ్యతలు అప్పగించాలని కూడా బీసీసీఐ పెద్దలు బలంగా ఫిక్స్ అయ్యారు. ఇక రాబోయే టెస్ట్ సిరీస్‌ల్లో రోహిత్ శర్మను కనీసం టీమ్‌లోకి తీసుకోవాలని కూడా బీసీసీఐ కానీ, సెలెక్టర్లు కానీ అనుకోవడం లేదంట. అందుకే ఇప్పుడిప్పుడే కోలుకున్న బుమ్రాను ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించి, అతను మళ్లీ గాయపడితే.. రోహిత్ తర్వాత టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలు ఎవరికీ ఇవ్వాలో తెలియని పరిస్థితుల్లో.. రాబోయే టెస్ట్ సిరీస్‌ల్లో టీమిండియాను బుమ్రా సమర్థవంతంగా నడిపించాలంటే, ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రాను దూరం పెట్టాలని బీసీసీఐ, సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.




# మనమంతా క్రీడాకారులం

**సామన్య ప్రజల్లో ఒకరిగా ఉండాలి**

**మనం క్రికెటర్లం. యాక్టర్స్, సూపర్ స్టార్స్ ఏమాత్రం కాదు**

**సూపర్‌స్టార్ కల్చర్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించొద్దు**

**మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**



టీమిండియాలో సూపర్‌స్టార్ కల్చర్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించవద్దని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. క్రికెటర్లు.. యాక్టర్లు కాదని, వారిని సూపర్‌స్టార్స్‌లా ట్రీట్ చేయవద్దని సూచించాడు. టీమిండియాలో సూపర్ స్టార్ కల్చర్‌కు తెరదించేందుకు బీసీసీఐ గత నెలలో 10 పాయింట్ గైడ్‌లెన్స్‌తో ఓ పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించడంపై ఆంక్షలు విధించింది. 45 రోజులకు పై ఉన్న పర్యటనలోనే కుటుంబ సభ్యులను అనుమతిస్తామని, అది కూడా రెండు వారాలకు మించి ఉండవద్దని పేర్కొంది. మూడు వారాల్లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగియనుండటంతో టీమిండియా ఆటగాళ్లు కుటుంబ సభ్యులను వెంట తీసుకెళ్లే వెసులుబాటు లేకుండా పోయింది. ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. భారత క్రికెట్‌లో వీలైనంత త్వరగా సూపర్ స్టార్ కల్చర్‌కు తెరదించాలన్నాడు. 'భారత్ క్రికెట్‌లో పరిస్థితులన్నీ సాధారణంగా మార్చడం అత్యంత ముఖ్యం. జట్టులో సూపర్ స్టార్‌డమ్, సూపర్ సెలెబ్రిటీస్ కల్చర్‌ను ఏ మాత్రం పోత్సహించవద్దు. ముందు ముందు పరిస్థితులన్నీ సాధారణం చేయాలి. మనం క్రికెటర్లం. యాక్టర్స్, సూపర్ స్టార్స్ ఏమాత్రం కాదు. మనమంతా క్రీడాకారులం. సామన్య ప్రజల్లో ఒకరిగా ఉండాలి. వారు మనతో పోల్చుకునేలా వ్యవహరించాలి. వ్యక్తిగత రికార్డులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవద్దు. ఉదాహరణకు మీరు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలా ఇప్పటికే ఎన్నో ఘనతలు సాధించి ఉంటే.. మీరు మరో శతకం సాధిస్తే అది గొప్ప మైలురాయిగా భావించవద్దు. ఈ ఘనతల కంటే గొప్ప లక్ష్యాలు పెట్టుకొని ఆడాలి.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టులో చేసిన మార్పులపై అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 15 మంది జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఎందుకని ప్రశ్నించాడు. భారత సెలెక్టర్ల నిర్ణయం తనకు అర్థం కాలేదని చెప్పాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్ కోసం యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులో నుంచి తప్పించడం సరికాదన్నాడు. దుబాయ్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలించడం లేదని, ఐఎల్ టీ20లో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని తెలిపాడు. కాగా భారత్‌తో వన్డే, టీ20 సిరీస్‌లను కోల్పోయిన ఇంగ్లండ్ జట్టుపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అగ్రహం వ్యక్తం చేశాడు. ఓడిన ప్రతీసారి సాకులు చెప్పడం ఆపేయాలని హితవు పలికాడు. ఈ వరుస పరాజయాలు ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఇంగ్లండ్ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయపడ్డాడు. ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ కోసం ఇంగ్లండ్.. భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. పరాజయాలు ఎదురైన ప్రతీసారి ఇంగ్లండ్‌కు సాకులు చెప్పడం అలవాటుగా మారింది.2023 వన్డే ప్రపంచకప్‌లోనూ ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఇప్పుడు కూడా ఆటగాళ్లు ఫామ్‌లో లేరు. జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నా.. వారు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. టెస్ట్ క్రికెట్‌లోనూ ఆ జట్టు పరిస్థితి ఇలానే ఉంది. డబ్ల్యూటీసీ పాయింట్స్ విధానం తనకు అర్థం కావడంలేదని బెన్ స్టోక్స్ విమర్శలు చేశాడు. ఓడిపోయిన ప్రతీసారి నిందలు వేయడం, సాకులు చెప్పడం సమంజసం కాదు. ఓటములను విశ్లేషించి తమ తప్పులను సరిదిద్దుకోవాలి. కానీ వారు అలా చేయడం లేదు. ఓటములను చాలా లైట్ తీస్కుంటున్నారు. ఇది విచారకరం'అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు.

# ముక్కోణపు వన్డే టోర్నీ ఫైనల్లో న్యూజిలాండ్ ఘనవిజయం




సొంతగడ్డపై వచ్చేవారం నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య పాకిస్థాన్ కు ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లాహోర్లోని గడాఫీ స్టేడియం వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే టోర్నీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఐదు వికెట్లతో ఓడిపోయింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. చాలా సాధారణమైన ప్రదర్శన చేసింది. బ్యాటింగ్ కు అనుకూలించిన పిచ్ పై పూర్తి కోటా కూడా ఆడకుండా 49.3 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌటైంది. మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్ ఇన్నింగ్స్ (46) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. విలియం ఓ రౌర్కే (4-43) పాక్ బ్యాటింగ్ నడ్డి విరిచాడు. ఛేదనను న్యూజిలాండ్ 45.2 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసి ఆడుతూ పాడుతూ పూర్తి చేసింది. డారిల్ మిషెల్ అర్ధ సెంచరీ (57)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నసీమ్ షాకు రెండు వికెట్లు దక్కాయి. ఓ రౌర్కే కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ లో 219 పరుగులు ఒక వికెట్ తీసిన సల్మాన్ ఆఘాకు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది. మెగాటోర్నీ ఆరంభ మ్యాచ్ ఈ రెండు జట్ల మధ్యే జరుగుతుండగా, కివీస్ ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగనుంది. టోర్నీ గత మ్యాచ్ లో 353 పరుగుల టార్గెట్ ను ఛేజ్ చేసిన పాక్.. ఈ మ్యాచ్ లో 242 పరుగులకే ఆలౌటైంది. కివీస్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో పాక్ ఏ దశలోనూ భారీ స్కోరు దిశగా సాగలేదు. రిజ్వాన్ తో పాటు, సల్మాన్ ఆఘా (45), తయ్యబ్ తాహిర్ (38) రాణించారు. బాబర్ ఆజమ్ (29) మరోసారి నిరాశ పరిచాడు. బౌలర్లలో మైకేల్ బ్రాస్ వెల్, కెప్టెన్ మిషెల్ శాంట్నర్ కు రెండు, నాథన్ స్మిత్, జాకబ్ డఫీకి తలా ఒక వికెట్ లభించింది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కివీస్ ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ విల్ యంగ్ (5) త్వరగానే పెవిలియన్ కు చేరాడు. ఇక్కడి నుంచి కివీస్ బ్యాటర్లు ఓపికగా బ్యాటింగ్ చేస్తూ ఒక్కో పరుగు జత చేస్తూ ముందుకు కదిలారు. మరో ఓపెనర్ డేవన్ కాన్వే (48), వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ లేథమ్ (56) అర్ధ సెంచరీతో సత్తా చాటాడు. మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (34) సమయోచితంగా ఆడటంతో వికెట్లు వరుస విరామాల్లో పడినా, కివీస్ ఇబ్బంది పడలేదు. బాధ్యతగా బ్యాటర్లంతా వ్యవహరించడంతో మరో 28 బంతులు మిగిలి ఉండగానే కివీస్ విజయం సాధించింది. ఈ టోర్నీలో అజేయంగా నిలిచిన న్యూజిలాండ్.. ఏకంగా కప్పునే గెలుచుకుని మెగాటోర్నీకి ముందు తన సన్నాహకాలను పటిష్టం చేసుకుంది. మిగతా బౌలర్లలో షాహిన్ షా ఆఫ్రిది, అబ్రార్ అహ్మద్,సల్మాన్ ఆఘాకు తలో వికెట్ లభించింది.



# జన్నిక్ సినర్‌పై నిషేధం

%ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ సింగిల్ విజేత, ప్రపంచ నంబర్‌వన్ జన్నిక్ సినర్ (ఇటలీ)కి షాక్ తగిలింది. గతేడాది వచ్చిన డోపింగ్ ఆరోపణలకు ఇప్పుడు శిక్ష ఖరారైంది. ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో సినర్ సింగిల్ ఛాంపియన్‌గా నిలిచాడు. కిందటి ఏడాది సినర్‌పై డోపింగ్ ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో డోపింగ్ టెస్టులో పాజిటివ్ వచ్చింది. అయినా సినర్ నిషేధం నుంచి తప్పించుకున్నాడు. అయితే దీనిపై ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీ తిరిగి విచారణ చేపట్టింది. దీంతో యాంటీ డోపింగ్ ఏజెన్సీతో సినర్ ఓ అంగీకారానికి వచ్చినట్టు తెలిసింది. మూడు నెలల నిషేధాన్ని సినర్ అంగీకరించినట్టు సమాచారం. ఫిబ్రవరి 9 నుంచి సినర్‌పై నిషేధం అమల్లోకి వచ్చినట్టు టెన్నిస్ వర్గాలు వెల్లడించాయి.

# ఒకే చోట ధోనీ, భజ్జీ.. అయినా మాటల్లేవ్..




%టీం ఇండియా మాజీ కెప్టెన్ ధోనీ ఎంత కూల్‌గా ఉంటాడో అందరికి తెలిసిందే. ఆట ఎంత క్లిష్ట పరిస్థితి ఉన్నా.. ఆయన ప్రశాంతంగా ఉంటూ జట్టును విజయతీరాలకు చేరుస్తాడు. అలాంటి ధోనీకి ఒక వ్యక్తిపై కోపం వచ్చిందట. దాంతో ఆయన గత 10 సంవత్సరాలుగా ఆ వ్యక్తితో మాట్లడటం లేదట. ఆ వ్యక్తి మరెవరో కాదు. స్పిన్ దిగ్గజం హర్భజన్ సింగ్. భారత జట్టులో ఈ ఇద్దరు కలిసి ఎన్నో మ్యాచులు ఆడారు. అంతే కాక, ఐపీఎల్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్(సిఎస్‌కె) జట్టులో ఆడారు.అయితే ఏం జరిగిందో తెలియదు కానీ వీరిద్దరి మధ్య మాటలు నిలిచిపోయాయట. ఈ విషయాన్ని హర్భజన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పి.. అందరికి షాక్ ఇచ్చాడు. 'నేను, ధోనీ మాట్లాడుకోవడం లేదు. సిఎస్‌కె తరఫున ఆడినప్పుడు కూడా కేవలం మైదానంలో మాట్లాడుకునే వాళ్లం. అంతకు మించి ఏం లేదు. ఇప్పటికే దాదాపు 10 ఏళ్లు అయింది. కానీ కారణం ఏంటో నాకు తెలియదు' అని అన్నారు. కానీ, ఈ వ్యాఖ్యలపై ధోనీ ఇంకా స్పందించలేదు.తాజాగా వీరిద్దరు ఒకే చోట కలిసి ఉన్న వీడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియాలో ధోనీ, హర్భజన్ పక్కపక్కనే ఉన్నప్పటికి.. ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం మనం గమనించవచ్చు. ఈ వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన అభిమాని.. ధోనీని బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో, భజ్జీని షార్క్ ఇండియా మాజీ జడ్జ్ అష్నీర్ గ్రోవర్‌తో పోల్చాడు. సల్మాన్ ఖాన్‌తో తనకు సరైన సంబంధాలు లేవు అంటూ అష్నీర్ గ్రోవర్ ఇలాంటి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసింది. మరి ధోని, హర్భజన్‌ల మధ్య గొడవకు అసలైన కారణం ఏదైనప్పటికి.. వాళ్లు మళ్లీ కలుసుకోవాలని అభిమానులు ఆశపడుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తమన్ కు బాలయ్య ఖరీదైన గిఫ్ట్



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ కాంబోకు మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన 'డిక్టేటర్', 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. బాలయ్య సినిమాకు తమన్ ఇచ్చే మ్యూజిక్ ఓ రేంజ్ లో ఉంటుంది. థియేటర్లలో సౌండ్ బాక్స్ లు బద్దలు అవ్వాల్సిందే. సినిమాతో పాటు వ్యక్తిగతంగా కూడా బాలకృష్ణ, తమన్ ల మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇక తాజాగా తమన్ కు బాలకృష్ణ ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. ఖరీదైన పోర్షే కారును బహుమతిగా ఇచ్చారు బాలయ్య. అలాగే కెరీర్ పరంగా మరెన్నో విజయాలు అందుకోవాలని యువ సంగీత దర్శకుడిని ఆశీర్వదించారు. తమన్ కు బాలకృష్ణ కారు బహుమతిగా ఇస్తున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఆంకాలజీ యూనిట్ ప్రారంభోత్సవంలో తమన్ గురించి బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తమన్ నాకు తమ్ముడితో సమానం. వరుసగా నాలుగు హిట్లు ఇచ్చిన తమ్ముడికి ప్రేమతో కారు గిఫ్ట్ గా ఇచ్చాను. భవిష్యత్తులోనూ మా ప్రయాణం ఇలాగే కొనసాగుతుంది" అని అన్నారు. ప్రస్తుతం బాలయ్య 'అఖండ 2' చిత్ర షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు కూడా తమన్ నే బాణీలు అందిస్తున్నారు. అఖండ 2కి కూడా థియేటర్లలో సౌండ్ బాక్స్ లు బద్దలు అవుతాయని ఇప్పటికే ఓ సందర్భంలో తమన్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# 'విశ్వంభర' మూవీలో మరో మెగా హీరో?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు వశిష్ఠ డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న తాజా చిత్రం విశ్వంభర. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ఓ సోషియో ఫాంటసీ కథతో రూపుదిద్దుకుంటోంది. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ఒక కీలక అప్‌డేట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. ఇందులో మరో మెగా హీరో సాయి దుర్గా తేజ్ అతిథి పాత్రలో కనిపిస్తారని సినీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన పాత్ర తాలూకు షూట్ మూడు రోజులు ఉంటుందని... ఇవాళ తొలిరోజు సాయి షూటింగ్ లో పాల్గొన్నారని సమాచారం. ఇప్పటికే అల్లు అర్జున్ వంటి హీరోలు కూడా చిరు సినిమాల్లో మెరిసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మెగా మేనల్లుడి వంతు వచ్చింది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. రెండు పాటలు, కొద్ది ప్యాచ్‌వర్క్ మినహాయిస్తే షూట్ మొత్తం పూర్తయినట్లేనని టాక్. కానీ, మూవీకి సీజీ వర్క్ చాలా ఎక్కువ. అది కూడా కీలకమైన బ్లాక్ లు ఉన్నాయట. దాంతో ఇంతకుముందు మేకర్స్ ప్రకటించినట్లు మే లో సినిమా విడుదల కాకపోవచ్చని సమాచారం.



# గోపీచంద్-సంకల్ప్ లకు నిర్మాత సెట్!

మ్యాచో స్టార్ గోపీచంద్ తో ఘాజీ ఫేం సంకల్ప్ రెడ్డి ఓ సినిమాకి చర్చలు జరుగుతున్నాయని ఇటీవల ప్రచారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అదే సమయంలో మళ్లీ గోపీ కోసం మాస్ డైరెక్టర్ సంపత్ నంది కూడా బరిలోకి దిగుతున్నాడని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో గోపీ ముందుగా ఎవరికి ఛాన్స్ ఇస్తాడు? అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. అయితే తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం గోపీ ఘాజీకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరి మధ్య స్టోరీకి సంబంధించి డిస్కషన్స్ ముగింపు దశకు చేరుకున్నాయని... స్క్రిప్ట్ లాక్ అయినట్లేనని గోపీచంద్ సన్నిహితుల నుంచి లీకైంది. అలాగే ఈ చిత్రాన్ని నిర్మించడానికి శ్రీనివాస్ చుట్టూరి ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది. తన సిల్వర్ స్క్రీన్ సంస్థపై నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాడుట. దీంతో దాదాపు ఈ ప్రాజెక్ట్ లాక్ అయ్యే దిశగానే అడుగులు పడుతున్నట్లు కనిపిస్తోంది. సంకల్ప్ తో సినిమా అంటే? ఎలా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. రొటీన్ కమర్శియల్ సినిమాలు తీయడు. వాస్తవ సంఘటనల్ని ఆధారంగా చేసుకుని టెక్నికల్ బ్యాక్ డ్రాప్ లో సినిమాలు తీయడం సంకల్ప్ ప్రత్యేకత.ఘాజీ-అంతరిక్షం-% సినిమాలతో వినూత్న దర్శకుడిగా గుర్తింపు దక్కిం చుకున్న సంగతి తెలిసిందే. తొలి సినిమా జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. బాలీవుడ్ లో ఐబీ 7 చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఇలాంటి ట్రాక్ రికార్డు కలిగిన సంకల్ప్ గోపీతో ఎలాంటి ప్రయోగం చేస్తాడో చూడాలి. ఇప్పటి వరకూ గోపీచంద్ కేవలం కమర్శియల్ సినిమాలే చేసాడు. వైవిధ్యమైన సినిమాలు తీసింది లేదు.

# ఆల్కహాల్ అలవాటుంది



టాలీవుడ్ ఆడియన్స్ కు సంయుక్తా మీనన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగుతో పాటూ తమిళ, మలయాళ సినిమాతో కూడా సౌత్ లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త భీమ్లా నాయక్ సినిమాతో అందరి దృష్టిని అలరించింది. సాగర్ కే చంద్ర దర్శకత్వంలో తెలుగు ఆడియన్స్ కు పరిచయమైన ఈ భామ ప్రేక్షకుల గుండెల్లో చోటు దక్కించుకుంది. విరూపాక్ష సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకోవడంతో పాటూ మంచి నటిగా కూడా పేరు తెచ్చుకుంది సంయుక్త. అమ్మడు ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంటుంది. సంయుక్తకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగే ఉంది. తాజాగా సంయుక్త ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తన లైఫ్ స్టైల్ గురించి చెప్పే క్రమంలో కొన్ని సంచలన కామెంట్స్ చేసింది. తనకు ఆల్కహాల్ సేవించే అలవాటుందని, కానీ అదే పనిగా తాగనని, ఎప్పుడైనా స్ట్రెస్ ఎక్కువైనప్పుడు మాత్రమే కొంచెం తీసుకుంటానని ఎలాంటి మొహమాటాలు లేకుండా చెప్పింది. మామూలుగా హీరోయిన్లకు ఇలాంటి అలవాట్లున్నా ఎవరూ బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ సంయుక్త మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ముక్కు సూటిగా చెప్పేసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పి తన ఫ్యాన్స్ ను ఆశ్చర్యపరిచిన సంయుక్త కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే భీమ్లా నాయక్ మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సంయుక్త మీనన్ ఆ తర్వాత కళ్యాణ్ రామ్ సరసన బింబిసారలో నటించింది. తర్వాత సాయి ధరమ్ తేజ్ సరసన విరూపాక్ష సినిమా చేసి హ్యాట్రిక్ హిట్లు అందుకుంది. తమిళంలో ధనుష్ సరసన చేసిన సార్ సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో అమ్మడు సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం బింబిసార2, స్వయంభు, అఖండ2 సినిమాలతో బిజీగా ఉంది సంయుక్త మీనన్.



# రష్మికపై కన్నడిగుల కన్నెర్ర..

ప్రస్తుతం హీరోయిన్ రష్మిక మందన్న హవా కొనసాగుతోంది. ఆమె పట్టిందల్లా బంగారం అన్నట్టుగా.. ఉత్తర, దక్షిణాది ఇండస్ట్రీలలో వరుస హిట్స్ సాధిస్తున్నారు. ఇటీవల తెలుగులో పుష్ప-2తో బ్లాక్‌బస్టర్ అందుకున్న కన్నడ బ్యూటీ.. ఇప్పుడు హిందీలో ఛావాతో మరో సూపర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. దాంతో రష్మిక మరో వివాదంలో చిక్కుకుంది. 'ఛావా' ప్రమోషన్స్ లో భాగంగా తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పుకొచ్చారామె. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. రష్మిక ఇలా అనడం ఇప్పుడు కర్ణాటకలో చర్చకు దారితీసింది. ఆమె వ్యాఖ్యలను తప్పుపడుతూ నటిపై కన్నడిగులు కన్నెర్ర చేస్తున్నారు. సొంతూరు విరాజ్‌పేట గురించి చెప్పకపోవడాన్ని కన్నడ వాసులు సోషల్ మీడియాలో తప్పుపడుతున్నారు. కర్ణాటకకు చెందిన రష్మిక ఎప్పుడు హైదరాబాదీ అయిందో చెప్పాలని నెట్టింట పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే కన్నడలో ఆమె సినిమాలు చేయకపోవడం పట్ల కూడా కన్నడిగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇక కర్ణాటక కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక.. హీరోయిన్ గా కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి ఎంట్రీ ఇచ్చారు. తొలిసారి రక్షిత్ శెట్టితో కలిసి ఆమె 'కిరిక్ పార్టీ' అనే మూవీలో నటించారు. ఆ తర్వాత రష్మిక తెలుగులో 'ఛలో' సినిమాతో పరిచయమై.. వరుస చిత్రాలతో బాగా పాప్యులర్ అయ్యారు. అటు బాలీవుడ్ లో 'పుష్ప', 'యానిమల్' చిత్రాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు 'ఛావా'తో మరో హిట్ కొట్టి ఆ క్రేజ్ మరింత పెంచుకున్నారు.

# 100 కోట్ల మార్క్ వైపు 'తండేల్' పరుగులు!



అక్కినేని నాగచైతన్య, చందు మొండేటి కాంబినేషన్ లో వచ్చిన 'తండేల్' సినిమా హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. విడుదలైన ఎనిమిది రోజుల్లోనే ఏకంగా రూ.95.20 కోట్లు కొల్లగొట్టింది. త్వరలోనే రూ.100 కోట్ల మార్కును అందుకోనుంది. టాలీవుడ్ బడా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. డీఎస్పీ సంగీతం సినిమాకు బాగా హెల్ప్ అయింది. పాటలతో పాటు బీజీఎంను కూడా అదరగొట్టారాయన. దాంతో సినిమా మరో స్థాయికి వెళ్లిందని చెప్పాలి. బుజ్జితల్లి, రాజుగా సాయి పల్లవి, చైతూ తమ పాత్రల్లో జీవించారు. దాంతో ఈ పాత్రలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ఇక పాకిస్థాన్ ఎపిసోడ్ సినిమాలో చాలా కీలకం. అయినా ఎమోషన్ అంతా రాజు, బుజ్జితల్లిల మధ్యే నడుస్తుంది. మూవీ ప్రారంభం నుంచి ఎండ్ కార్డ్ పడేవరకూ తమ ప్రేమతో నింపేశారు.